RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 284 పేజీలు - 08 శనివారం 06 సెప్టెంబర్ 2025

## 15న కామారెడ్డిలో కాంగ్రెస్ బహిరంగ సభ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఈ నెల 15న కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. స్థానిక సంస్థలకు ఈ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే కామారెడ్డి బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకత్వం సంకల్పించినట్లు సమాచారం. గతంలో కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించినందున, ఇప్పుడు కూడా అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తే బాగుంటుందని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి వేదిక నుంచి హామీ ఇచ్చినందున, మళ్లీ అక్కడే సభ నిర్వహించి చట్టపరంగా రిజర్వేషన్లు కల్పించలేకపోయినా, పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి వేదిక ద్వారానే బిసిలకు హామీ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించారు. కామారెడ్డిలో సభ నిర్వహించినట్లయితే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి, ఇంకా ఇతర జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు తరలి రావడానికి సౌకర్యంగా ఉంటుందని కూడా వారు భావించారు. అయితే వర్షాలను దృష్టిలో పెట్టుకునే ఈ సభ నిర్వహించాలని పార్టీ నాయకులు భావిస్తున్నారు. వర్ష భీభత్సం, వరదలు ఉంటే మరో రోజుకు వాయిదా వేయాలని వారు నిర్ణయించారు.

## రెండోసారి ముఖ్యమంత్రి
# కావాలనుకుంటున్నా!
### గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. **మిగతా 2లో...**

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను
# తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు **మిగతా 2లో...**

## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ
### తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# నేడే నిమజ్జనం

- నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- ట్యాం బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం
- ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు **మిగతా 2లో...**



## పెట్టుబడుల ఆకర్షణకు
# సహకరించండి
### ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ
### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ




## భారత్‌తో సంబంధాలు దిగజారాయి
### - ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. **మిగతా2లో...**



## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం




కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం


- ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం
- విఎవో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి




# కెసిఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లంబన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. **మిగతా 2లో...**



# రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!



(మొదటి పేజీ తరువాయి)
హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

### ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ
### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకురాలేం

(మొదటి పేజీ తరువాయి)
సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# నేడే నిమజ్జనం



(మొదటి పేజీ తరువాయి)
శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు

### ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

**(మొదటి పేజీ తరువాయి)** భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

### జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు.

# కెసిఆరే సుప్రీం

(మొదటి పేజీ తరువాయి)
మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే నాడికి తెచ్చాం. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు.తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.

# యూరియా కొరతనూ తీర్చాలిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది

● సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ అల్వాల వీరయ్య



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 5:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో విలేకరుల సమావేశంలో కామ్రేడ్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఈ సంవత్సరం ఖరీఫ్ కాలానికి దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, కేంద్రం కేవలం ఇప్పటివరకు 5:20 లక్షల మెట్రిక్ యూరియా మాత్రమే సరఫరా చేసిందని వివరించారు, తెలంగాణ రాష్ట్రంలో యూరియా విషయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రళ్లో రైతన్నలు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్న యూరియా దొరకడం లేదని వివరించారు, రైతన్నలు అర్ధాకలీ తో పిఎసిఎస్ లా దగ్గర రాత్రి 4:30 గంటల నుండి క్యూ లైన్ లో ఉంటున్నారని వివరించారు యూరియా విషయంలో ఉదాహరణకి గత ఐదు రోజుల కింద మరిపెడ కేంద్రంలోని, వేల మందితో ధర్నా నిర్వహించామని, తెలిపారు, కేంద్రం ఇప్పటికైనా తక్షణమే స్పందించి యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు, రాష్ట్రంలో రైతన్నలు పిఎసిఎస్ కేంద్రాల వద్ద మరియు ఎరువుల దుకాణాల వద్ద నైటు,పగులు పడిగా పలు కాస్తున్నారని తెలియజేశారు, యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చొరవ మరింత పెరగాలని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్రం ఇవ్వడం లేదనే సాకుతో వాళ్ల మీద వదిలేస్తున్నారు తప్ప, గట్టి ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు, మన రాష్ట్రంలో వరి ,పత్తి లక్షల హెక్టార్లలాల్లో సాగు అవుతుందని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి పండించడంలో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూరియానూ వెంటనే సరఫరా డిమాండ్ చేశారు లేకుంటే రాష్ట్రంలో యూరియా ఉద్యమం తప్పదని మరొకసారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం: భక్తుల కోలాహలం





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 5:** నరసింహుల పేట మండలంలోని అన్ని గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో, కోలాటాలు, భజన పాటల నడుమ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో మెయిన్ చౌరస్తా లో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక చవితి నుంచి తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథులను శుక్రవారం సాయంత్రం 8 గంటల ప్రాంతంలో నిమజ్జనం చేశారు నెల్లికుదురు ఆకేరువాగులో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో వినాయకుడిని నిమజ్జనం చేసినట్లు కమిటీ సభ్యులు కల్లెడ మధు తెలిపారుఈ కార్యక్రమంలో సిహెచ్ విక్రమ్ దసురు శ్రీనివాస చారి.కల్లెడ అభినయ్ రాజ్ కుమార్. కొండపత్తిని జగదీశ్వర్ కొండపత్తిని రమేష్ బత్తుల రమేష్ యాదగిరి శ్రీను ముత్తయ్య. నయీమ్ భాష. ఎండి అంజాత్. యాకయ్య మల్లికార్జున్ వేముల విజయ్ మంచాల వేణు. కే రమేష్. బొమ్మగాని సురేష్. గణేష్. అంకం రామకృష్ణ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గౌరవ ఎంఈఓ ఉండగా ముఖ్య అతిథులుగా మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి, మరియు తహసిల్దార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పదిమంది ఉపాధ్యాయులు గౌరవ సత్కారాన్ని పొందడం జరిగింది.ఉత్తమ ఉపాధ్యాయులుగా చంద్రుగొండ హై స్కూల్ ఉపాధ్యాయులు కే. కృష్ణారావు, అలంకాని పేట హై స్కూల్ ఉపాధ్యాయిని ఏ.రేణుక, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్ రాజి రెడ్డి, పాక శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాపురం, ఎం,శంకరయ్య, ఎస్ జి టి ఎంపీపీ ఎస్ సూరిపల్లి,పి.ప్రతాప్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ యు పి ఎస్ అమీన్ పేట బిక్షపతి,ఎస్జీటీ నెక్కొండ ,ఏం సంపూర్ణ, ఎస్జిటి ఎంపీపీ ఎస్ తోపనపల్లి ,టి.ప్రసాద్ ఎస్ జి టి ఎస్ పత్తిపాక,బి సరిత సిఆర్టి కేజీబీవీ, నెక్కొండ లను సన్మానించడం జరిగింది.అన్ని కాంప్లెక్స్ ల ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఐఎస్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం








**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 05:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గల శ్రీ కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ ,ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు వున్నా కానీ, వాటన్నిటినీ తయారు చేసేది ఉపాధ్యాయులే... ఉపాధ్యాయులు విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతలు అని అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పూజ్యులైన పాఠశాల గురువులకు ప్రశంసా పత్రాలు అందించి గౌరవంగా సత్కరించారు.ఈ ప్రోగ్రాం లో ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బ తండాలో అన్నదాన కార్యక్రమం

● ఈ కార్యక్రమానికి మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 5:** మండలం లోని కొమ్ములవంచ గ్రామపంచాయతీ పరిధిలోని దుప్ప తండా లో తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన ప్రసాదం చేయడం జరిగింది వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమానికి దాత జాటోత్ రాజు విజయ దంపతులు అన్నదాన కార్యక్రమానికి దాతగా ఇచ్చారు అన్నదాన ప్రసాదం దాతల సహకారంతో అన్న దాన ప్రసాదం చేయడం జరిగింది. తొమ్మిది రోజులు నవరాత్రుల సందర్భంగా దుబ్బ తండాలో సుమారు 500 మంద ప్రసాదానికి తరలి వచ్చారు ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరిపెడ బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి అన్నదాన కార్యక్రమం చేయడం వలన చాలా సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోవినాయక కమిటీ సభ్యులు తండవాసులు గోపి సుమన్ కాంగ్రెస్ నాయకులు మైదం వీరన్న మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనం రోజు మద్యం సేవించి నీళ్లలోకి దిగకూడదు

**నిమజ్జనం రోజు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**భక్తులకు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 5:** ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నిమర్జన ఉత్సవాలలో పాల్గొనాలి అని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆయన మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాకుల చెరువును సందర్శించి చెరువు కట్ట వద్ద వినాయక నిమజ్జనం ఘాట్ను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసిందనీ,ట్రాఫిక్ నియంత్రణ , భద్రతా పరంగా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు నిమజ్జనం కోసం వచ్చే సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు అంబులెన్స్, రక్షణ బృందాలు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రజలందరూ పోలీసులకు సహకారాన్ని అందించాలని , ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ నంబర్కు కాల్ చేయగలరు లేదా సమీప పోలీసులను సంప్రదించగలరు.ఈ పవిత్ర వేడుకను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు రోజు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో నిమర్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి డిజె సౌండ్ లతో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఆహ్లాదకరమైన సంతోషకరమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి అన్నారు అలాగే ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి అని అధికారులకు సూచించారు చిన్నపిల్లలు ఈతరానివారు అలాగే తాగి ఎవరైనా వస్తే అలాంటి వారిని నీళ్లలోకి దిగకుండా అధికారులు చూడాలి అన్నారు నిమజ్జనం రోజు తాగి ఎవరితో గొడవలు పెట్టుకోకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ ఎస్ ఐ సతీష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ విజయానంద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ జాటోత్ సురేష్ రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు

# జడ్పీహెచ్ఎస్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

- జడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగారావు.




**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5:** నెక్కొండ మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ లో దేశవ్యాప్తంగా జరుపుకునే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగారావు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక మంచి విద్యావేత్తగా అదేవిధంగా తత్వవేత్తగా ఎదిగి తాను జీవితంలో మొదటగా ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని, ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా మన దేశ అత్యున్నతమైన పదవులైన భారత ఉపరాష్ట్రపతిగా మరియు రాష్ట్రపతిగా కొనసాగి ఎన్నో అత్యుత్తమైన సేవలను దేశానికి అందించారు అని వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా ఈ సమావేశంలో నెక్కొండ గ్రామస్తులు పెద్దలు చల్లారగోతం రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే విద్యను అందించే గురు స్థానం చాలా ప్రత్యేకమైనదని వారికి సమాజంలో మంచి గుర్తింపు గౌరవం ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు.అదేవిధంగా విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో అత్యున్నతమైనటువంటి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మరియు రఘురామయ్య సురేందర్ రెడ్డి ఇమాన్యుల్ లక్ష్మణ్ వినయ్ కుమార్ ఉప్పలయ్య నరసయ్య మరియు వెంకటేశ్వర్లు,ఐలయ్య రంజిత్ కుమార్, ప్రశాంత్,తిరుపతి మరియు పూర్ణిమ, ఖతీజుల్ కుబ్రా విజయలక్ష్మి,అన్నపూర్ణ,లక్ష్మి మరియు గ్రామస్తులు నేతల సారంగం, ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్,మరియు మదార్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వి,శేఖర్ రెడ్డి, కారంగుల సురేష్ .




**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నర్సంపేట రోడ్డులో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, ముగింపు కార్యక్రమానికి కొనసాగిస్తూ గణపతి శోభాయాత్రను నిర్వహించడం జరిగింది.ఈ శోభాయాత్రలో పాల్గొన్న గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ వాసులు దుగ్గి వెంకన్న, కొల్లి సుబ్బారెడ్డి, వి శేఖర్ రెడ్డి, కారంగుల సురేష్,కొత్తపెల్లి పురుషోత్తం రావు,( విక్కీ) విక్రమ్, భాస్కర్, ఆంధ్రజ్యోతి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, తదితరులు గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఘనంగా నిమజ్జనం కార్యక్రమంతో ముగించడం జరిగింది.

# మహిళా అదృశ్యం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 5 :** రామన్నపేట గ్రామానికి చెందినా బరిగేల గోపాల్ తండ్రి లింగయ్య అను అతను తన భార్య అయిన విజయ, వయస్సు 28 సంవత్సరాలు ను నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. తేది 03.09.2025 రోజు ఉదయం 09.00 గంటల సమయం లో తన ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా బయలుదేరి వెళ్ళినది. తిరిగి ఈ రోజు వరకు రాక పోవడం తో మరియు తన మొబైల్ ఫోన్ స్విచ్ అఫ్ చేసి ఉండటం తో పిర్యాది భార్య గురించి బంధువుల దగ్గర చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి. నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 05:** మండల కేంద్రంలోని సాయికృష్ణ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మైఖేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో వెలుగు నింపేది గురువులేనని, ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానం సమాజ నిర్మాణానికి పునాది వంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి అపర్ణ, స్రవంతి, భవాని, నాగమణి, అనిత, యాస్మిన్ .సాయి చందు, మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి నీటిని విడుదల చేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి గుండాల మండలం శుక్రవారం రోజున నవాబుపేట రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి,నీటిని విడుదల చేసారు.స్వయంగా బీర్ల అయిలయ్య గేటు తిప్పి గుండాల మండలానికి నీటిని విడుదల చేసి, గుండాల వైపు వెళ్తున్న గంగమ్మ తల్లికి పువ్వులు, కుంకుమ్మ పసుపు,సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.



## తెలంగాణ ఆడబిడ్డలకు రేవంతన్న బతుకమ్మ కానుక ఇందిరమ్మ చీరలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా.. ఒక్కొక్కటి 800 విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ.ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, తెలం గాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న రేవంతన్న సర్కార్. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.

## 8న కలెక్టరేట్ ముట్టడి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామీ మాదిగ

### - సమస్త పెన్షనుదారులకు పెన్షను పెంచాలని డిమాండ్‌తో....



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు 6000 పెన్షన్,సమస్త చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని ప్రధాన డిమాండుతో సెప్టెంబర్ 8న యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని డివిజన్ల పెన్షన్ దారుల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముట్టడి. వేలాది మంది పెన్షన్ దారులతో పెన్షన్ పెంపుకై రండి తరలి రండి కలెక్టరేట్ ముట్టడిలో భాగస్వాములు కండి!ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామీ మాదిగ. మరియు ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్, సిపిహెచ్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ.

## ఇరుకుటుంబాలను పరమర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఇరుకుటుంబాలను పరమర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వారు కట్ల చంద్రయ్య పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పినారు. అనంతరం ఇటీవల కర్ణాకర్ రెడ్డి సతీమణి చనిపోయిన విషయం తెలవగానే కరుణాకర్ రెడ్డి ఇంటికి వచ్చి కరుణాకర్ రెడ్డికి మనోధైర్యానిచ్చి ఆయనను ఓదార్చడం జరిగింది. వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రోపెసర్ కోదండరామ్ 70వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమ నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులుదామరోజు వీరాచారి, కోంతం యాదిరెడ్డి, జనీగే విష్ణు వర్ధన్ లు శుక్రవారం రోజున ఉపాధ్యాయ దినోత్సవం రోజు తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫేసర్ కోదండరామ్ జన్మదినం. ఈనాటికీ 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి 70వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామని అన్నారు.



## పిఆర్‌టియు తెలంగాణ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొయ్యడ సురేందర్, పోరిక రామన్న నాయక్, మహిళా జిల్లా అధ్యక్షులుగా బానోతు రాజేశ్వరి లను ఏకగ్రీవ ఎన్నిక





**తొలి అక్షరం ,ములుగు సెప్టెంబర్ 05:**ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీ స్కూల్ లో శుక్రవారం పిఆర్టియు తెలంగాణ ములుగు జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రౌతు రాజు, ఎన్నికల అధికారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షులుగా కొయ్యడ సురేందర్ ప్రధాన కార్యదర్శిగా పోరిక రామన్న నాయక్, మహిళా జిల్లా అధ్యక్షులు గా బానోతు రాజేశ్వరిలను ప్రకటిస్తూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ములుగు జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ ముందుంటామని అభిప్రాయపడ్డారు. ముఖ్యఅతిథి రౌతు రాజు మాట్లాడుతూ నూతన కార్యవర్గం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసే క్రమంలో ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ ఎక్కువమంది ఉపాధ్యాయులను సంఘ కార్యకలాపాల్లో పాల్గొనే విధంగా కార్యాచరణ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర సహా అధ్యక్షునిగా ఎన్నికైన పర్వతాల సతీష్ కుమార్ ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇర్సవడ్ల కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గా సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులుగా దయరాజు రమేష్ గారిని, మహిళా జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సుజాత, మహిళా జిల్లా ఉపధ్యక్షులుగా చందన, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భారతి మరియు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పిఆర్‌టియు తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రజిత, వెంకటలక్ష్మి, భారతి, చందన, సుజాత, రమణమ్మ, సారంగపాణి, రాకేష్, సతీష్ కుమార్, రాజేశ్వరి, రమేష్ లను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పిఆర్‌టియు తెలంగాణ అవార్డులు అందజేయడం జరిగింది

## మృతుడు దోంతరబోయిన వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

### ఆర్థిక సహాకార దాత కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి వాస్తవ్యులు బి ఆర్ ఎస్ కార్యకర్త దొంతరబోయిన వెంకటేష్ ఆనారోగ్య కారణాలతో గురువారం రోజున మరణించినందున వారి మరణానికి సంతాపం తెలియజేస్తూ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ .5000/%-% రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు , బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య, బిఆర్ఎస్ నాయకులు బిజ్జాల సోమరాజయ్య,దుంపల కిషన్ రెడ్డి,లగ్గాని లక్ష్మీనారాయణ, లగ్గాని కృష్ణమూర్తి,లగ్గాని నరసయ్య,మస్కాపురం వెంకటయ్య,పోతుగంటి అంజయ్య,బుజ్జోజు శ్రీనివాస్, చెవ్వ వెంకటయ్య,చెవ్వ ఉప్పలయ్య,దయ్యాల రమేష్, పట్టురి వీర సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కరుణాకటాక్షం అందరిపై ఉండాలి

- మోత్కూల గూడ గ్రామంలోని వినాయక పూజా,అన్నదాన ప్రస్తుత వితరణ కార్యక్రమలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/నందిగామ,సెప్టెంబర్ 05:** విఘ్నేశ్వరుని కరుణాకటాక్షం అందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో శివాజీ యూత్ వినాయక మండప వద్ద ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని మండపాల నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వినాయకుని మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రస్తుతం వితరణ కార్యక్రమంలో పాల్గొని వినాయకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శివాజీ యూత్ మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దాత జెట్ట నాగేష్,అన్న ప్రసాదం వితరణ దాత జెట్ట రమేష్ ని,టిఆర్ఎస్ నాయకులను అభినందించారు.గణనాధుని అనుగ్రహం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో వెలగొందాలని ఆకాంక్షిస్తూ నవరాత్రుల సందర్భంగా గ్రామంలోని మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూలగూడ మాజీ సర్పంచ్ ఎల్లమ్మనర్సింలు,గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 5:** రామన్నపేట మండలంలో రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని మన్యశ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్పీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని వారు మాట్లాడుతూ ఈ దేశంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది అని ఇందులో భాగంగానే జీఎస్టీ లో గతంలో నాలుగు స్లాబులుగా 5% 12% 18% 28% ఉన్న జీఎస్టీ ని 5% 18% రెండు స్లాబుల్గా మార్చి మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలు చేయడం జరిగింది ఈ సంస్కరణ చేయడం వల్ల నిత్యవసర వస్తువులు ధరలు చాలా మేర తగ్గడం జరుగుతుంది దేశ ప్రజలకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం నాడు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకి దీపావళి కానుక ఉండబోతుంది అని చెప్పేసి చెప్పడం జరిగింది చెప్పిన విధంగానే జిఎస్టి రేట్లను తగ్గించి దేశ ప్రజలకి దీపావళి కంటే ముందుగానే ఈనెల 22 నుంచే నూతనంగా మార్చినటువంటి జీఎస్టీ రేట్లు అందుబాటులోకి రానున్నాయి ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమే అని చెప్పడం జరిగింది అలాగే ఈ కార్యక్రమాలు ప్రతి ఊరిలో ప్రతి బూతులలో నిర్వహించాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాము శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి రేపాక లింగస్వామి బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు బెల్లి లింగస్వామి ముగ్గు నరసింహ ఏనూతుల సురేష్ కైరంకొండ సంతోష్ సురేష్ సుధీర్ బాత్క సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన దేవుని లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న సతీమణి బీర్ల ఫౌండషన్ చైర్మన్ బీర్ల అనితమ్మ ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యంను శుక్రవారం నాడు 5వ రోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని ఇంటికి పంపించి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ధ్యానబోయిన నరేష్ ముదిరాజ్, ధ్యానబోయిన బొందయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎరుకల వెంకటేష్, దేవరుప్పల ఐలయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,దేవరుప్పల బాలయ్య,వీసం రాజయ్య,కొండ%శీ% వెంకటేష్ గౌడ్,కొడారి రామస్వామి యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు,గాదె ప్రవీణ్ గొప్ప కొండల్ రెడ్డి,ధ్యాన బోయిన ప్రవీణ్,నాయకులు,నల్ల రాజు, కోట జహంగీర్,కోట భాస్కర్,కోట గణేష్,ధ్యాన బోయిన ఉపేందర్, యాకూబ్,కృష్ణ,గాదె మల్లేశ్, పిట్టల జయరాములు,సూర బోయిన మల్లయ్య, నర్సింలు, గువ్వ ఆంజనేయులు,గుజ్జుక రామ చంద్రం,దేవుని శ్రీను,గుజ్జ రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన కంచర్ల భూపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 5:** ప్రముఖ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు... డాక్టర్ చెరుకు సుహాస్ . తమ నవ్య హాస్పిటల్ ను... భాస్కర్ టాకీస్ వద్దకు మార్చి ఈరోజు.. నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చే ప్రారంభించారు... ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. డాక్టర్ సుహాస్ నవ్య హాస్పిటల్... పేద వర్గాల వారికి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్నారని.. ఇందుకు వారిని అభినందిస్తున్నట్టు తెలియ చేశారు. ప్రస్తుతం డీఈఓ ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసుకున్న ఈ హాస్పిటల్.. మరింత అభివృద్ధి చెందుందని.. పట్టణంలోని పేదవాగలవారికి ముఖ్యంగా మైనారిటీలకు. అందుబాటులో ఉందని, కనగల్ తిప్పర్తి మార్గాల నుండి వచ్చే వారికి కూడా చాలా అనుకూలంగా ఉందని... అందరికీ అందుబాటులో ఉండే వైద్యాన్ని... తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తారని... అందిస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో.. బిఆర్ఎస్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, ముస్లిం మైనారిటీ నాయకులు..కలీమ్ నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్. మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్.. గుండెబోయిన జంగయ్య అబ్రార్, తదితరులు పాల్గొన్నారు.

## 8న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని,అసంపూర్తిగా ఉన్న కల్వర్ట్ లను మరియు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఈనెల 8న జరిగే తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ఆత్మకూరు (ఎం)సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం జేఏఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జక్క దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యానాల దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను కేంద్రం తగ్గించడంతో రైతులకు సరిపడా యూరియా దొరకక పోవడ%శీ%తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియాను తీసుకరావడంలో కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ మరియు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని,రాష్ట్ర వ్యాప్తంగా ఈ మధ్యలో కురిసిన అకాల వర్షాలతో అనేక ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,ఇండ్లు కూలిపోయిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్,సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుర్రం రాజమణి, కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి,కసరబోయిన సత్తయ్య , కల్వల నర్సయ్య, మారుపాక అంజయ్య, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, దుర్గ పతి నరసింహ, సోమన బోయిన నరసింహ,తాళ్ళపల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబి సందర్బంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణి





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదిన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులు,ప్రేమ,శాంతి సౌహార్దం, మానవతా విలువలను,బోధించిన ప్రవక్త మహమ్మద్ అడుగు జాడల్లో యువత నడవాలని అన్నారు. అలాగే ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి, ఐక్యత, సంతోషాలు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్,ఎండీ షానూర్ బాబా,సయ్యద్ ఆమెర్, ఎండీ బబ్లు,ఎండీ వసీమ్,ఆదిల్,షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండలం కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి ,రచ్చ శంకర్ లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులను అందరు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల ప్రభాకర్, సుల్తాన్ పురుషోత్తం,పర్కాల నర్సయ్య,శంకరయ్య,మాద నర్సయ్య,జన్నాయికోడె రామలింగయ్య,మజ్జిగ నర్సయ్య, పాల్గొన్నారు.

# ఊదరి దశరథకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన ఊదరి దశరథ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం రోజున వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,25,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గరిసె రవి, పల్సం సతీష్ గౌడ్, గోపరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, సీనియర్ నాయకులు పాలకూర్ల మల్లేశం , పులగూర్ల లింగారెడ్డి ,కోమటిరెడ్డి మల్లారెడ్డి, పుల్లగూర్ల నర్సిరెడ్డి, సలిగంజి రామ్ మల్లయ్య, బాధిత కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయం మహబూబాబాద్ బయ్యారం హైవే రోడ్డు

**మహబూబాబాద్ నుండి ఇల్లందు,భద్రాచలం 60 పిట్ల మెయిన్ రోడ్డు వర్షాలకు గుంతలు పడి ప్రజలకు వాహన రవాణా దారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి: సిపిఎం మహబూబాబాద్ పట్టణ కమిటీ డిమాండ్**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5: మహబూబాబాద్ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్, ఇల్లందు రోడ్డు లోని శ్రీనివాస బాయిల్డ్ మిల్ దగ్గర వర్షాలకు గుంతలు పడ్డ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు.సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ గత 15 రోజుల నుండి ఏడాతేరేపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి రోడ్డు మధ్యలో రెండు ఫీట్ల లోతుతో గుంతలు ఏర్పడం వలన గర్భిణీ స్త్రీలను హాస్పటల్ కు తీసుకొనివచ్చే వాహనదారులు ఆ రోడ్డుపై పోవాలంటే భయపడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఆ భారీ గుంతలో పడి అనేక చోట్ల దెబ్బలు తగిలి చాలా మంది హాస్పిటల్ పాలు అయినరాని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మందికి టూ వీలర్స్ వెహికల్స్, ఆటో కిందపడి దుము లైట్లు పగిలి వెహికి లు చెడిపోవడంతో రిపేరు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాహన దారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఆర్ అండ్ బి అధికారులతో పాటు మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపీ ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని నిర్లక్ష్యం చెయ్యకుండా వెంటన్నే రోడ్డు గుంటలు మరమ్మతు పనులు చెయ్యాలని డిమాండ్ చేసారు.లేనివెడల సిపిఎం పార్టీఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు ఎండి రజాక్,పంజాల ఉపేంద్ర,శాఖ కార్యదర్శిలు జంగాల కాలమ్మ, జనగాం సైదులు, ఎస్కే ముస్తఫా,భువనగిరి దేవేందర్,షేర్ల శ్రీనివాస్, జంగ ఉమాశంకర్,రాజు, లక్ష్మయ్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8 పెన్షన్ దారుల ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

**భువనగిరి పట్టణంలోని హన్మాన్ వాడ, సంజీవ నగర్లలోని డివిజన్లలో పెన్షన్ దారుల చైతన్య సదస్సులో పిలుపునిచ్చిన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం భువనగిరి పట్టణంలోని హన్మాన్ వాడ,సంజీవ నగర్లలోని డివిజన్లలో చేయూత పెన్షన్ దారుల చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మరుసటి నెలనే చేయూత పెన్షన్ దారుల పెన్షన్ వికలాంగులకు రూ,,6000,వృద్దాప్య,వితంతు, గీత,నేత,బీడీ కార్మిక ఇతర పెన్షన్ దారులకు రూ,,4000 లకు పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు దాటిందని ప్రభుత్వ పరంగా ఎన్నో కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తు అచేతన వ్యవస్థలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా దాటవేయడం అన్యాయమని మానవతా వాది ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేయూత పెన్షన్లను పెంచాలని డిమాండ్తో రాష్ట్ర వ్యాప్తంగా మానవతా ఉద్యమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లా నియోజకవర్గం కేంద్రాలలో పెన్షన్ దారుల చైతన్య సదస్సులు నిర్వహించి సెప్టెంబర్ 8న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చారు అని పట్టణం లోని అన్ని డివిజన్లలో గలచేయూత పెన్షన్ దారులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ,చేయుత పెన్షన్ దారుల సంఘం నాయకులు ఉడుత మల్లేష్, రేపాక నర్సింహ్మా,ఏడుమేకల లక్ష్మణ్, వంగ అశోక్,కవ్వడి వెంకట్ రెడ్డి, పొన్నాల సుగుణ, తల్లా రాజమణి, అంకం సిద్దమ్మ, చల్లగురుగుల అనురాధ, గడ్డం పద్మ, పల్లెపాటి భాగ్యమ్మ,పిట్టల నీలమ్మ, కానుగంటి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జ గ్రామంలో వినాయక నవరాత్రులు సందర్భంగా అన్నదానం కార్యక్రమం

**• పాల్గొన్న కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన శ్రీవినాయక పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా వినాయకుని ప్రత్యేక పూజలో గ్రామ ప్రజలతో కలసి పాల్గొని ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యం కలగాలని వినాయకుడిని కోరుకున్నారు". గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా వినాయక పూజలో పాల్గొనడం జరిగింది.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ నందు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలను పాఠశాలలో ఒక రోజు ముందుగానే నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకున్నారు నేడు పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదిన వేడుకలు భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా సతరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూఉపాధ్యాయులు విద్యార్థుల ప్రయాణాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రపంచం గురించి వారి అవగాహనను రూపొందిస్తారు మరియు దానిలోని అవకాశాలను ఆవిష్కరించారు . విద్యార్థులు పెరుగుతున్నప్పుడు మరియు అనేక అవకాశాలను కనుగొన్నప్పుడు, ఉపాధ్యాయులు వారి ఉత్సుకత మరియు ఆశయాలను పెంపొందించుకుంటారు. ఈ ప్రభావం ఉపాధ్యాయులను మన సమాజంలో ముఖ్యమైన సభ్యులను చేస్తుంది. అని వివరించారు. విద్యార్థుల నృత్యాలు చూపరులను ఎంతో ఆకర్షించాయి. ఇందులో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం










తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 5:రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగినది గ్రామంలో భక్తి శ్రద్ధలతో మహిళలు చిన్నపిల్లలు పెద్ద ఎత్తున ఆటపాటలతో బాయ్ బాయ్ గణేశా అని ఆటలతో పాటలతో కార్యక్రమంలో పాల్గొన్నారు









# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: నాలుగు గోడల తరగతి గది నుండి నాలుగురికి ఉపయోగ పడేలా విద్యార్థిని తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అనే నానుడిని నిజం అని నమ్ముతూ భారతదేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకు ంటున్న సందర్భంగా ఆలేరులోనీ విఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప,రామకృష్ణ విద్యామందిర్ ప్రిన్సిపాల్ బండిరాజుల శంకర్,ఎవరెస్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్-అనిత మేడం,ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కాయితీ ప్రభాకర్ రెడ్డి,ప్రియదర్శిని అవార్డు గ్రహీత డా.తిరునగిరి శ్రీనివాస్ లకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ వారిని శాలువాలతో ఘనంగా సత్కారించడం జరిగింది.

# చదువు చెప్పిన గురువులను సన్మానించిన ఎమ్మెల్యే మందుల సామెల్





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురు మండలం లక్ష్మిదేవి కాల్వ గ్రామానికి చెందిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ శుక్రవారం రోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువులను కలుసుకొని సన్మానం చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని అన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా రంగారావు.



తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నెక్కొండ మండలము నుండి ఎన్నికైనటువంటి నెక్కొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగారావు కి అదేవిధంగా యుపిఎస్ బంజరపల్లి ఎస్ జి టి రంజిత మేడం, కి మరియు జడ్.పి.హెచ్.ఎస్ సూరిపల్లి ఎస్ ఎ పి డి సుజాత,పిఎస్ మామిడి తోట తండా ఎస్ జి టి దేవిలాల్ కిపి ఆర్ టి యు నెక్కొండ మండల శాఖ పక్షాన హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బుశిపాక యాదగిరికి ఎల్ఓసీ చెక్కును అందచేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ముసిపట్ల గ్రామానికి చెందిన బుశిపాక యాదగిరి తండ్రి పాపయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలిసి వారి చికిత్స కొరకు శుక్రవారం రోజున ప్రజాసేవకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ రూ,, లు 4,00,000/- (నాలుగు లక్షలు)ఎల్ఓసీ చెక్కును అందజేసినారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తొలి అక్షరం/కేసముద్రం సెప్టెంబర్ 5:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి చాలా ఉన్నతమైందని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## యూరియా కోరత రైతుల పాట్లు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి అడ్డగూడూరు మండలంలో యూరియా కొరత. యూరియా కోసం తన ముగ్గురు పిల్లలతో వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డ మహిళ. ఆకలికి ఏడుస్తున్న తన చంటిబిడ్డకు అక్కడే పాలు ఇస్తున్న హృదయ విదారక సంఘటన. రాష్ట్రంలో యూరియా కొరత ఎంత తీవ్రంగా ఉందో బారులు తీరిన మహిళలను చూస్తేనే అర్థం చేసుకోవచ్చు అంటున్న నాయకులు.

## భక్తి శ్రద్ధలతో మిలాద్-ఉన్-నబి వేడుకలు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణం కేంద్రంలోని మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం అనేది 1500, జాస్ను ఈ మౌలిద్ ఉన్–నబీ పండుగలో ఒక భాగం. ఈ పవిత్ర దినాన ముస్లింలు ప్రవక్త జీవితాన్ని స్మరించుకుంటారు. వీధులు, మసీదులు, ఇళ్లలో విందులు, కవాతులు, శ్లోకాలు, అలంకరణలతో జరుపుకుంటారు. ఈ సంబరాలలో భాగంగా ప్రజలకు పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేయడం ద్వారా దాతృత్వాన్ని ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ లీడర్ మహమ్మద్ వాహేద్, షకీల్ అహ్మద్, సాదిక్, అహ్మద్ పజల్, అసిఫ్, అఫ్జల్, అజార్, శంషుద్దీన్, మహ్మద్ ఖాజా, రఫీ, హుస్సేన్, ఇంతియాజ్, ఆయాజ్, సకీబ్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేష్‌ని శోభాయాత్ర.

**– అధ్యక్షులు దొడ్డ నగేష్, పిఎస్ఎస్ చైర్మన్ మారం రాము.**

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనోత్సవాలలో పాల్గొన్న మహిళలు. ఆటపాటలతో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు ఆడి, పాడి ఆనంద ఉత్సాహాలతో గణేష్ యొక్క నిమజ్జన కార్యక్రమంలో శోభాయాత్ర కొనసాగించడం జరిగింది. మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా కొనసాగిన శోభాయాత్రను వివిధ ప్రాంతాల ప్రజలు వీక్షిస్తూ ఆనందించడం జరిగింది.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర: ఎంఈఓ మనోహర్

**తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జీవితాన్ని తీర్చిదిద్దుతారు : ఎన్.కే. రాజేంద్ర ప్రసాద్ రావు..**

**ఉపాధ్యాయుని కీర్తి అతని విద్యార్థుల్లో కనిపించాలి: డివిఎన్ స్వామి**









**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ఎంఎ షాద్‌నగర్ ( తెలంగాణ రికగ్నైసేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ప్రెసిడెంట్ రమణారెడ్డి కార్యదర్శి వంశీ కృష్ణ అద్వర్యం లో "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు %-% 2025" కార్యక్రమం సాయి రాజా కన్వెన్షన్ హాల్, నాగులపల్లి రోడ్, షాద్‌నగర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణంలోని 46 పాఠశాలలకు చెందిన ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ లకు చెందిన 180మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయడం జరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టీ. మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం మన సమాజ బాధ్యత అని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాజేంద్ర ప్రసాద్ (టాగోర్ హై స్కూల్ కరస్పాండెంట్, టిఆర్ఎస్ఎంఏ సీనియర్ సభ్యుడు) పాఠశాలల నిర్వహణలు ఉపాధ్యాయులకు అండగా ఉండాలి, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతిఒక్కరి పాత్ర ఉందన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన డి.వి.ఎన్. స్వామి (ప్రిన్సిపల్ – షాద్‌నగర్ ఇంగ్లిష్ మిడియం స్కూల్, టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు) ఆధునిక శిక్షణా విధానాలు, మారుతున్న విద్యా అవసరాలపై ఉపాధ్యాయులు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్స్ రమణా రెడ్డి, కె.వంశీకృష్ణ, రఫత్ సుల్తానా, స్వాతిరెడ్డి, ఆనంద్ , రిజ్వాన్, భీమ్ శంకర్, మధుసూధన్, యూసఫ్, రాజన్, పి.ఆనంద్, కె. సతీష్ , కల్పన, సుధాకర్ రెడ్డి, వీరేష్, రాజు, రవి ప్రకాష్, పావని, నరేంధర్ , వెంకట రమణ, వెనిలా, ఆశిష్ బాబు, సాంకుట్టి, నవీన్ కుమార్, కవిత, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ఒక్కరోజు శాంతియుత సమ్మె

- **నెక్కొండ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రేషన్ డీలర్లు మేము గత 40 సంవత్సరాల నుండి రేషన్ డీలర్ల గా పనిచేస్తున్నాము. గవర్నమెంట్ నిబంధనల ప్రకారం ప్రజా పంపిణీ చేస్తున్నాము. కానీ మాకు కనీసం లేబర్ యాక్ట్ ప్రకారం కూడా చేసిన పనికి గవర్నమెంట్ వారు వేతనం ఇస్తలేరు. రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో డీలర్లకు 5000 రూపాయల గౌరవ వేతనం, మరియు క్వింటాలకు 300 రూపాయల కమిషన్ ఇస్తా అని వారి మేనిఫెస్టోలో పెట్టినారు. (అసెంబ్లీ ఎన్నికల సమయంలో) మాట ఇచ్చినారు ప్రభుత్వం వచ్చి 21 నెలలు అయింది. ఆ రోజు నుంచి అందరినీ కలిసి వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఇంతవరకు మా గురించి ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తలేరు, మరియు మాకు ఐదు నెలల సెంట్రల్ కమిషన్ పడలేదు, అందుకు అనుగుణంగా తెలంగాణ రేషన్ డీలర్ అసోసియేషన్ ఒక్కరోజు బందుకు పిలుపు ఇచ్చినది అందుకు కట్టుబడి ఈరోజు మా మండలం నుండి అందరము బందు పాటిస్తున్నాము!!!! **సానుకూల మా డిమాండ్స్** 1 ఐదువేల రూపాయల గౌరవ వేదం ఇవ్వవలెను. 2, ప్రతి క్వింటాలకు 300 రూపాయలు కమిషన్ ఇవ్వవలెను. 3, ప్రతి నెల పంపిణీ అయిన తర్వాత వెంటనే మా కమిషన్ పడవలెను సెంట్రల్ కమిషన్ స్టేట్ కమిషన్ అని ఉండకూడదు. 4, హెల్త్ కార్డు ఇవ్వవలెను. 5, ఇండ్ల స్థలము ఉన్నవారికి ఇందిరామ్మ ఇల్లు ఇవ్వవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నెక్కొండ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి యడ్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి పదాల శ్రీలత సురేందర్, సహాయ కోశాధికారి సంతోష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ జనగాం వెంకట్ నారాయణ, సీనియర్ డీలర్లు జల్లి బుచ్చయ్య, వాగ్య నాయక్, మరియు మహేందర్, హాట్ సింగ్, సుబ్బారావు పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా ముగిసిన యువకుడి ప్రాణం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్(ప్రతాప్ రెడ్డి దావకాన)లో వైద్యుడి నిర్లక్ష్యంతో ఒక యువకుడి( ఏనుగుల ఉదయ్ ) ప్రాణం అర్ధాంతరంగా ముగిసిపోయింది. గతంలో ఇదే హాస్పిటల్లో ఇలాంటి సంఘటనలు కొన్ని జరిగాయి. అప్పుడు కొంత మంది పెద్ద మనుషులని చెప్పుకునే వాళ్ళు వారి పబ్బం గడుపుకోవడానికి బాధితుడికి న్యాయం చేయకుండా వైద్యుడు తోటి మూలకాత్తై కేసులని తప్పు త్రోవ పట్టించి వైద్యుడికి సహకరించారు. కాబట్టి ఈ విషయంలో ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్)జిల్లా కలెక్టర్ వైద్యుడుపై విచారణ చేసి అసోసియేషన్ నుండి సస్పెండ్ చేయాలని అలాగే బాధితుడికి 50లక్షల పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేసి బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాము అని బిజెపి ఆలేరు శాఖ అధ్యక్షుడు నంద గంగేష్ అన్నారు.

## ఘనంగా క్రాంతి హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

- **సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం**
- **క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**







**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబరు 05:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హైస్కూల్ చంద్రుగొండ లో ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా క్రాంతి హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థి భవితవ్యం నాలుగు గోడల తరగతి గది నుండి నాలుగురికి ఉపయోగ పడేలా విద్యార్థిని తీర్చిదిద్దేది ,ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అనే నానుడిని నిజం. అని నమ్ముతూ భారతదేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని, ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని యొక్క పాత్ర పటాలకు కాకుండా మానవ శ్రమ విలువలకు తావివ్వాలని సమాజం యొక్క పోకడని గురించి వివరించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల కు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ, వారిని శాలువాలతో ఘనంగా సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఈ సుమన్, జి సంపత్, సిహెచ్ సూరయ్య, సిహెచ్ రాజమౌళి, అప్పం సదానందం, బీర్రు రమేష్, సుధాకర్ కొయ్యడ, శ్రీధర్, ఉపాధ్యాయనీ లు ఈ, మాధవి, శిల్ప, రవళి, పద్మ, కవిత, సంధ్యారాణి, రమ దేవి, పి ఈ టి అనిత లు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తుల గల్లంతు

- **ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు నీటిలో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాద ఛాయలు**
- **ఎస్డిఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపడుతున్నామన్న స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు**
- **గజఈతగాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక ఎమ్మార్వో**





**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్5:** గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. వేములపల్లి మండల కేంద్రంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదంపై స్థానిక అధికారులు వివరణ ఇస్తూ శుక్రవారం రోజున మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గణేష్ విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమానికి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలోనికి తీసుకువచ్చారని. విగ్రహాన్ని కాలువలో నిమజ్జన కార్యక్రమం ముగించుకున్న తర్వాత ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య(45)అనే వ్యక్తి కాలువలోనికి దిగి కాళ్లు కడుక్కోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు హెచ్చరించగ అక్కడినుండి వెళ్లి పక్కనే ఉన్న మెట్ల దగ్గర దిగి కాళ్లు కడుక్కుంటూ ఉండగా కాలుజారి నీటిలో పడడం జరిగిందని, అతడు నీటిలో పడిన దానిని గమనించిన అతని కుమారుడు పున్న శివమణి(20)తండ్రిని కాపాడడానికి కోసం నీటిలో దూకగ ఇద్దరు కూడా ఒకరినొకరు అలుముకొని నీటి ప్రవాహానికి కొట్టుకు పోవడం జరిగిందని చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రమాద స్థలానికి చేరుకుని వెంటనే ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించడం జరిగిందని వీలైనంత త్వరగా వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. నిమజ్జన కార్యక్రమ ప్రాంతంలో మొదటి రోజు నుండి అక్కడికి వచ్చినటువంటి ఈతగాళ్ల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారు విధులకు రావడం మానివేశారని ప్రమాదం జరిగిన సమయంలో వారు ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షులు చర్చించుకున్నారు. చనిపోయిన వ్యక్తికి ఒక కూతురు కూడా ఉండడంతో గత పది సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడం, ఇప్పుడు తండ్రి మరియు అన్న ఇద్దరు మరణించడంతో అనాథ అయిన ఆ చిన్న పాపను చూసి మోత్కూర్ గ్రామంలోని ప్రజలు దుక్కోదృతులు అయితున్నారు.

## ఇందిరా నగర్ వినాయక లడ్డు వేలంలో సోంతం చేసుకున్న పీర్జాదిగూడ కార్పోరేటర్ నేరెళ్లపల్లి మధుసూదన్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం ఇందిరానగర్ కాలనీలో బాబు జగ్జీవన్ రావు యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పబడిన విగ్నేశ్వరుని వద్ద నవరాత్రులులో విశేషపూజలు అందుకున్న లడ్డు వేలం పాటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అనుచరుడు పీర్జాదిగూడ కార్పొరేటర్ (23వ డివిజన్ ) నేరెళ్లపల్లి మధుసూదన్ రెడ్డి 40,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుని దయవలన అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని యూత్ సభ్యులు ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు బాబు జగ్జీవన్ రావ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూరం గ్రామంలోని శ్రీసిద్ది వినాయక మండపం వద్ద వినాయకుడి లడ్డూ వేలంపాటలో 45,000 రూ,, లకు పాట పాడి లడ్డును తుమ్మల సత్తిరెడ్డి తండ్రి రాజిరెడ్డి దక్కించుకున్నారు.

# చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ నూతన దంత ఆస్పత్రి ప్రారంభం

## ఎమ్మెల్సీ..తక్కల్లపల్లి రవీందర్ రావు.

## డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు... డాక్టర్ వివేక్.







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అత్యధిక వైద్య సదుపాయాలతో, ఆధునిక టెక్నాలజీ కలిగిన పరికరాలతో, మంచి వైద్య నైపుణ్యం కలిగిన దంత వైద్యులు డాక్టర్ సుమంత్ కన్న మంగళంపల్లి ఆధ్వర్యంలో నూతన హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలని మహబూబాబాద్ జిల్లాకి చెందిన ప్రముఖులు ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సతీమణి భూక్య ఉమా మురళి నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్, ప్రముఖ చిత్రకారుడు మంగళంపల్లి వెంకన్న (కన్న) టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, డాక్టర్ చింత రమేష్, ఐఎంఏ ప్రెసిడెంట్ బానోత్ నెహ్రూ రాథోడ్,టీఎన్జీవో ప్రెసిడెంట్ వడ్డేబోయిన శ్రీనివాస్,ప్రముఖ వైద్య బృందం, బంధుమిత్రులు ఆప్తులు పాల్గొని హాస్పిటల్ ని ఘనంగా ప్రారంభించారు. చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ద్వారా దంతాలను సరిచేసి క్యాప్స్ వేయబడును. అదేవిధంగా పంటి రంగు గల సిమెంట్ ఫీలింగ్ చేయబడును. మెటల్ సెరామిక్, జిర్కోనియా ఫిక్స్ పళ్ళ బ్రిడ్జెస్ అమర్చబడును. ఊగుతున్న పళ్ళను, పుచ్చిపోయిన పళ్ళను, జ్ఞాన దంతాలను నొప్పి తెలియకుండా తీయబడును, చిన్నపిల్లలకు కౌన్సిలింగ్ మరియు ట్రీట్మెంట్ ఇచ్చి వారికి అత్యధిక సౌకర్యాలతో వైద్యం చేయబడును. పళ్ళు లేని వారికి ఇంప్లాంట్ పద్ధతిలో పళ్ళు అమర్చబడును, తీసి పెట్టుకునే పళ్ళ సెట్టు మా ప్రత్యేకత పొగాకు, పాన్,గుట్కా,వంటి పళ్లకు స్కేలింగ్ ట్రీట్మెంట్, క్లీనింగ్ చేసి, ఫ్లోరోసిస్ వల్ల రంగు మారిన దంతాలను బ్లీచింగ్ చేస్తాం. ఎత్తు పళ్ళు వంకర పళ్ళు, సందుపళ్లకు అత్యధిక పద్ధతిలో అతి తక్కువ సమయంలో, అతి తక్కువ ధరలో అమర్చి చిరునవ్వు మెరిసే విధంగా మా హాస్పటల్ నందు చేస్తాం అని వైద్యులు సుమంత్ కన్నా మంగళంపల్లి తెలిపారు. ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇన్ని దంత వైద్యశాలలు ఉన్న చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రారంభం మహబూబాబాద్ జిల్లా వాసులకు ఎంతో శుభప్రదంగా, ఉపయోగపడుతుందనీ భావిస్తున్న. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సుమంత్ మంగళపల్లి ప్రారంభించే ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం. ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రారంభోత్సవానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సిపిఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి,ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, డాక్టర్ జగదీష్, డాక్టర్ వినీల్ రెడ్డి,బొడ్డుపల్లి ఉపేందర్, కొండ హనుమంతు, పద్మం ప్రవీణ్ కుమార్, మంగళంపల్లి రాజకుమార్ మంగళంపల్లి సూరమ్మ, డాక్టర్ సందీప్తి, జూలకంటి సీతారాం రెడ్డి, బానోత్ సిద్దు నాయక్, మహమ్మద్ ఖలీల్, పుచ్చకాయల రామకృష్ణ, స్నేహితులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని హాస్పిటల్ ప్రారంభించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రాత్రి జరిగిన ఈ వేడుకలను రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని వృత్తులను తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తే అని అన్నారు. అనంతరం 35 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువ జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. రామరాజు భిక్షపతి, మోతుకురి శ్యామల్ రావు, ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉమ్మగాని అరుణ్ కుమార్, చొప్పరి శ్రీనివాస్, కళ్లెం వెంకట్ రెడ్డి, బొల్లం ఉప్పలయ్య, బాణాల వీరయ్య, గుండు సులోచన, స్నేహ బిందు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 05:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పస్తం సాంబ తండ్రి పస్తం సైదులుతో ఘనంగా వినాయక నిమజ్జనం







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి,(సాంబ పస్తం) సెప్టెంబర్5:** తొర్రూర్ పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ ఏడాది గణేష్ నిమజ్జనం ఒక ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. స్థానిక తొర్రూర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ ఇంట్లో 9 రోజుల వినాయకుని నిలబెట్టుకున్న సందర్భంగా ఈరోజు 10 పదవరోజు తండ్రి పస్తం సైదులతో కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలి అక్షరం పేపర్ ఎడిటర్ పస్తం సైదులు ఆయన పెద్ద కుమారుడు పస్తం సాంబ ఇద్దరూ కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి వినాయక నిమర్జన కార్యక్రమాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పస్తం సైదులు మాట్లాడుతూ.... వినాయక ఉత్సవాలు మన సంస్కృతిలో ఒక భాగం అని ఆయన అన్నారు. తన కొడుకు పస్తం సాంబ తో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఉత్సవాలు మన యువతకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడానికి ఒక మంచి అవకాశం అని అన్నారు. అనంతరం పస్తం సాంబ మాట్లాడుతూ. తన కుటుంబ సభ్యులతో వినాయకుడి నిమర్జనం చేయడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుటి అబ్బ స్వామి, తూర్పాటి శివగోపాల్, తూర్పాటి శీను,నర్కుటి జంప,నర్కుటి సాయి, పత్తి బుచ్చిబాబు, నర్కుటి మద్దయ్య, చిత్తారి శీను,మాదేని సారయ్య,చార్ల శ్రీనివాస్, మరియు కుటుంబ సమేతంగా బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నిమజ్జనం కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎస్పీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** మహబూబాబాద్‌లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్ స్వయంగా మదర్ థెరిసా సెంటర్ నుంచి నిజం చెరువు నిమజ్జన ఘాట్ వరకు నడుచుకుంటూ పర్యవేక్షించారు. అనంతరం నిజాం చెరువు వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి అధికారులకు సూచనలు చేశారు. బోటులో అధికారులతో కలిసి నిజాం చెరువు మొత్తం తిరిగి పరిస్థితిని సమీక్షించారు. డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు,సిబ్బంది మున్సిపల్ సిబ్బంది,ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



# గురు బ్రహ్మలారా...

## ఉపాధ్యాయులే జాతికి వెలుగు..

## గురువులు చెప్పిన మాటలే నాకు ఆదర్శం..

## నిజాయితీగా ప్రయాణం చేస్తా..

## మీ ఆదర్శాలను నిలబెడతా..

## గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## చదువు చెప్పిన గురువులతో పాటు నియోజకవర్గ ఉపాధ్యాయులకు సత్కారం..




**తొలి అక్షరం/షాద్ నగర, సెప్టెంబర్ 05:** సకల విజ్ఞాన భాండాగారాలను విద్యార్థులకు విలువైన ఆస్తులుగా రాసి ఇచ్చి తల్లిదండ్రులు కూడా చేయని మేలు చేసి ఉపాధ్యాయులే జాతికి వెలుగని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువులు చెప్పిన మాటలే ఆదర్శంగా వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన గురువులకు సన్మానం నిర్వహించారు. తనకు చదువు చెప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించి ఘన సత్కారం చేసి పాదాభివందనం చేసిన ఆయన, నియోజకవర్గంలోని ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులను పిలిచి సత్కరించారు. వారిని ఘనంగా సత్కరించి అనంతరం భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు వీర్లపల్లి శంకర్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. వీర్లపల్లి శంకర్ మొదటి నుంచి తెలివైన విద్యార్థి అని, ఏది చెప్పినా క్రమశిక్షణతో చేసేవాడని అందుకే ఈ రోజున ఈ స్థాయిలో ఉన్నాడని కొనియాడారు. ఇలాంటి శిష్యుడు తమకు ఉన్నందుకు గర్వపడుతున్నామని వెల్లడించారు. ఉపాధ్యాయుల




స్వార్థపరులని, తమ శిష్యులు అందరూ ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటారని కానీ శంకర్ లాంటి కొంతమంది మాత్రమే ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ , బాలరాజ్ గౌడ్, సరాపు జగదీశ్వర్, రామారావు, వీర్లపల్లి శంకర్ గురువులు సాయి రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మణ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. **గురువు లేని ప్రపంచం లేదు..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** ఈరోజు ప్రపంచం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందింది.. సాంకేతికంగా ఎన్నో అడుగులు ముందుకు పడ్డాయి. క్రమక్రమంగా జరుగుతున్న ఈ అభివృద్ధికి గురువుల కృషి, తమ శిష్యులను ఉన్నత స్థాయికి చేర్చాలన్న వారి తపనే ప్రధాన కారణమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మా కాలంలో గురువులకు భయపడి ఎంతో క్రమశిక్షణతో చదివే వాళ్ళమని ఇప్పటి విద్యార్థులలో అలాంటి క్రమశిక్షణ అవసరమని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోపాటు సంస్కారం కూడా అలవడుతుందని, ప్రైవేటు విద్యాలయాల్లో అది ఉండదని అన్నారు. విద్య విలువ తెలుసు కాబట్టి నియోజకవర్గంలో ఏకృత పాఠశాల, పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాజకీయాల కారణంగా ప్రస్తుత తరుణం లో సమాజం భ్రష్టు పట్టే పరిస్థితి ఏర్పడిందని, దీనిని సరిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న డాక్టర్ గోపీనాథ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, గౌరవ డాక్టరేట్ శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న ""ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్""" ఫౌండర్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ గోపీనాథ్ మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, పాటి మీదిగూడెంలో టీచర్ విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా జరుపుకునేటువంటి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును ఇతను బోధిస్తున్నటువంటి తీరుతెన్నులు సమాజసేవ కు గాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు చేతుల మీదుగా శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారు. ఈ ఉపాధ్యాయుడు పిల్లలకు వినూత్న రీతిలో పాఠాలు బోధిస్తూ చిన్ననాటి నుండే మనకు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి సమాజంలో ఏ విధంగా ముందుకు నడవాలో చిన్ననాటి నుండే నేర్పిస్తూ తనదైన ముద్ర వేసుకుంటూ తన వృత్తి ధర్మంతో పాటు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని తన జీతం నుండి కొంత భాగాన్ని ప్రతి నెల వెచ్చిస్తూ పిల్లలుకు, పేద విద్యార్థులకు కావలసినవి అందిస్తూ సమాజంలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు కాకుండా అన్ని పనులు చేయగలరని సమాజంలో ప్రభుత్వ ఉపాధ్యాయుని గౌరవాన్ని రోజుకు పెంచుతున్నాడు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గూడూరు మండల అధికారి రవికుమార్,హెడ్మాస్టర్ సుమలత ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ మనం కష్టాన్ని నమ్ముకుని మన అనుకున్నా లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉంటే ఫలితమనేది దాని అంతట అదే వస్తుందని, నేను వచ్చి పోవడానికి కాదు ఇచ్చి పోవడానికి వాక్యాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నానని ఉపాధ్యాయుడు అనేవారు కేవలం నాలుగు గోడల మధ్యలో పాటలు బోధించడమే కాకుండా విలువలతో కూడిన విద్యను అందించాలని ముఖ్యంగా సమాజంలో వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా చిన్నప్పటినుండి వారికి ఉత్తేజపరుస్తూ వినూత్నమైన రీతులలో పాఠాలు బోధిస్తే పిల్లలు ఆసక్తికరంగా వింటారని దానిని ఆచరణలో పెడతారని దానివల్ల సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. నేను భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు అందుకోవాలని అదే లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు..



# దేశ భవిష్యత్తుకు దిక్సూచి ఉపాధ్యాయుడే



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5: మహబూబాబాద్ లో సమీకృత కలెక్టర్ సముదాయంలోని మీటింగ్ హాల్లో ఘనంగా జరిగిన గురుపూజోత్సవం జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్ వి ఎన్ పి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో మన జిల్లా ఎస్ఎస్సి ఫలితాల్లో మొదటి స్థానం సాధించినందుకు ఉపాధ్యాయులు అందరికీ అభినందనలు తెలిపినారు. కలెక్టర్ మాట్లాడుతూ "ఒక పుస్తకం మనసును మార్చగలదు.!! కానీ ఒక ఉపాధ్యాయుడు జీవితాన్ని మార్చగలడు.అని లి" మన దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని ,విద్యార్థులను ఆ భవిష్యత్తుకు సిద్ధం చేసే శక్తి, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ,అందుకే ఉపాధ్యాయుల వృత్తి అత్యంత పవిత్రమైనది, ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు మాత్రమే కాదు, ఆయన ఒక మార్గదర్శకుడు, ప్రేరణ శక్తి,సమాజ నిర్మాత,ఒక విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి, ఉపాధ్యాయుల కృషి ఎప్పుడూ ఉంటుందని , అందుకే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి, సమాజంలో ముందుకు నడవాలి అని తెలిపినారు.ముఖ్య అతిథి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మాట్లాడుతూ మన మొదటి గురువు మన తల్లిదండ్రులు తరువాత ఉపాధ్యాయులు.ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఉన్నాను, ఉపాధ్యాయుడు విద్యార్థికి గురువు మాత్రమే కాక, మార్గదర్శకుడు, ప్రేరణ దాత కూడా, మీ అందరి నిబద్ధత, కృషి పట్ల నేను గర్విస్తున్నాను. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దడంలో, మీ సేవలు చిరస్మరణీయం,విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దే మహత్తరశక్తి ఉపాధ్యాయులదే అని విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు, సహకరించిన ఉపాధ్యాయులందరికీ, పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన 12 మంది ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను కలెక్టర్, ఎమ్మెల్సీ, డి ఈ ఓ సన్మానించినరు.ఈ కార్యక్రమం లో శ్రీరాములు, అప్పారావు, సంతోష్, ఆజాద్, పూర్ణ చందర్,ఉమామహేశ్వర్, సతీష్, శ్రీనివాస్ వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

# విద్యా బుద్ధులను నేర్పించిన గురువులను మించిన దైవం లేదు: లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5: శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు నా గురువు గోపు సమ్మయ్య ని కలిసి వారిని ఘనంగా శాలువాతో సత్కరించి పూలమాల వేసి పండ్లు అందజేసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం. ఎం జె ఎఫ్ మాట్లాడుతూ ఒక జాతీయ క్రీడాకారుడిగా దేశంలో నన్ను మహబూబాబాద్ ప్రాంతం నుండి పరిచయం చేసిన ఘనత వారి సొంతం.నా లాంటి వారు సుమారు 2 వేల మందిని జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఆడించిన ఘనత ఆయన సొంతం నా తల్లి, తండ్రి తరువాత నాకు గురువు గా నన్ను ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడాకారుడిగా తయారు చేయడమే కాకుండా ఈ సమాజంలో నాకంటూ ఒక ప్రత్యేకమైన గౌరవం ఉందంటే దానికి వారి కృషి ఎంతో ఉంది.కాకతీయ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ లలో ఖోఖో లాంటి నూతన గేమ్ లను పరిచయం చేసిన ఆయన సొంతం.వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సింగిల్ హ్యాండ్ గణేష్...

**• 43 సంవత్సరాలుగా ఒకే ఒక్కడు.. • ఇది లింగారెడ్డిగూడెం గ్రామస్తుల ప్రత్యేకత.. • గ్రామస్తుల ఐక్యతకు, ప్రత్యేకతకు నిదర్శనం**

**• డీజే లేదు.. మైకు లేదు.. అంతా భజనే**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: గల్లి గల్లిలో గణపయ్య.. వార్తలు మనం తరచూ చూస్తుంటాం.. పట్టణాన్ని వదిలి పల్లెకు పాకిన ఈ సంస్కృతి విస్తరించి గ్రామాలకు కూడా వ్యాపించింది. ప్రస్తుతం ప్రతి గ్రామంలోని వీధివీధిలో వినాయకుడు దర్శనమిస్తున్నాడు. కానీ లింగారెడ్డిగూడెం రూటే వేరు.. 43 ఏళ్లుగా ఈ గ్రామంలో గణపయ్య ఒకే ఒక్కడుగా ఏకచిత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. పార్టీలు వేరైనా, విధానాలు వేరైనా గణపతి విషయంలో మాత్రం గ్రామస్తులంతా ఒకే తాటిపై నిలబడి తమ ప్రత్యేకతను చాటుతున్నారు. సరిగ్గా 43 సంవత్సరాల క్రితం రెడ్డి సంఘం భవనంలో వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించడం జరిగింది. గ్రామ పెద్దలు చల్లా సుదర్శన్ రెడ్డి, చల్లా పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిరాటంకముగా కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం అమరలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో ఇక్కడి గణపయ్య పూజలు అందుకుంటున్నాడు. మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య, బక్కని నర్సింలు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు ఉన్న ఈ గ్రామం ఇద్దరు ఎమ్మెల్యేలను నియోజకవర్గానికి ఇచ్చింది. కానీ ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఊరంతా ఒక్కటై ఒకే ఒక్క వినాయకుని ప్రతిష్టించి కలిసి మెలసి కార్యక్రమాన్ని జరుపుకుంటుండడం విశేషం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని, ఇతర గ్రామాలలో ఇది ఆదర్శంగా మారాలని కాంగ్రెస్ సీనియర్ నేత లింగారెడ్డిగూడెం అశోక్ ఆకాంక్షించారు. రెడ్డిగూడెం తన స్వగ్రామ్ అయినందుకు తను గర్వపడుతున్నట్లు తెలిపారు. తమ గ్రామంలో వినాయక వారోత్సవాల సందర్భంగా డీజేలు, మైకులు ఎలాంటి శబ్ద కాలుష్యం ఉండదని కేవలం భజనలు పూజలు మాత్రమే చేస్తామని పేర్కొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తే ఇక తిరుగుబాటే..!

**గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**గిరిజనుల భవిష్యత్తుతో చలగాటమాడితే ఖబర్దార్...!**

**లంబాడాలపై అసత్య ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయాలి**

**తెల్లం వెంకట్రావు,సోయం బాబురావులపై తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీ, సుగాలి గిరిజనులను తొలగించాలన్న కుట్రను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. 1976లో అధికారికంగా ఎస్టీ జాబితాలో చేర్చబడిన లంబాడీలను, ఇప్పుడు రాజకీయ లాభాల కోసం వెనక్కి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గిరిజన హక్కులను కాజేయాలని చూస్తే ఇక మేము నిశ్చలంగా కూర్చోము. లంబాడీలు, గిరిజనులు, బంజారాలు ఒకే గొంతుతో ఐక్యమత్యంగా ఉద్యమిస్తారు. ఈ అన్యాయం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రగులుతాయి. రాస్తారోకోలు, బందులు, నిరసనలు తప్పవు. మా భవిష్యత్ తరాలకు అన్యాయం జరగకుండా చివరి వరకు పోరాడతామని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలతో గిరిజన సమాజాన్ని విభజించకూడదని హెచ్చరించిన ఆయన, మా ఉనికి, మా గుర్తింపు, మా హక్కుల కోసం అవసరమైతే తిరుగుబాటుకే సిద్ధం అవుతాము. ఇది కేవలం లంబాడీల సమస్య కాదు, ఇది గిరిజనుల గౌరవం, భవిష్యత్తు అని గట్టిగా పేర్కొన్నారు. గిరిజన సమాజం మొత్తం ఈ అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎస్టీ జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.

# శాంతి దూత సందేశాన్ని అనుసరించాలి పాటించాలి

**మహమ్మద్ ఫరీద్. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5: ప్రపంచ శాంతి దూత మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫరీద్ మాట్లాడుతూ సృష్టికర్త పై అచంచలమైన విశ్వాసాన్ని కలిగి ఉండి అవధులు లేని శాంతి, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, మానవత్వాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని అన్నారు. తోటివారిపట్ల ప్రేమ దయతో ఉండటమే మానవ జీవిత పరమార్థమని బోధించిన ప్రవక్త బోధనలను అనుసరించి పాటించడం ద్వారా సర్వ మానవ సౌఖ్యం కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ రిజ్వీ, అసిఫ్ అలీ,రఫిక్,మఖ్బల్, సాజిద్ ,ఇమ్రాన్,ఫయజ్,జాకిర్,అస్లం,మోహసిన్,సయిద్,తబ్రజ్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రోడ్ వినాయక మండపం వద్ద రక్ష యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి యువ నాయకులు క్యామ మహేష్**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్ వినాయక మండపం వద్ద రక్ష యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ వినాయక పూజ, అన్న ప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,అందె బాబయ్య పాల్గొని వినాయకుని పూజ అనంతరం మాట్లాడుతూ విగ్నేశ్వరుని చల్లని చూపుతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వినాయక మండప సభ్యులు నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి అన్న ప్రసాద వితరణ దాత సిద్ధల కుమార్ ని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు క్యామ మహేష్, బీజేపీ కార్యకర్తలు, పటేల్ రోడ్డు వినాయక మండపం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎస్ఆర్ నగర్ కాలనీ లడ్డు 1,61,000


**• వేలంపాటలో లడ్డూను కైవసం చేసుకున్న మంచన్ పల్లి ప్రియాంక రమేష్ గౌడ్ దంపతులు • ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు**

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఎస్ఆర్ నగర్ కాలనీలోనీ పార్క్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వేలంపాటలో లడ్డు 1,61,000 ధర పలికింది. మల్లికార్జున కాలనీకి చెందిన మంచన్ పల్లి ప్రియాంక రమేష్ గౌడ్ దంపతులు లడ్డును వేలంపాటలో దక్కించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారనీ, కాలనీ వాసులందరూ కలిసి జరుపుకున్న ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా ముగిసాయని వారు తెలిపారు. ఆ భగవంతుని దయవల్ల అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.ఈ నిమజ్జనం వేడుకల్లో మహేష్, సతీష్, సంజీవ రెడ్డి, అశోక్, ప్రతాప్ రెడ్డి, నందు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి నవీన్ రెడ్డి, మల్లికార్జునప్ప, శ్రీనివాస్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

**డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:మానుకోట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసినారు.పట్టణంలోని హరిజనవాడ,బెస్త బజార్ లోని వినాయకుడి మండపాలను సందర్శించి తన డి ఎస్ ఎఫ్ ఐ బృందం తో మొక్కుకున్నారు.ఆడపడుచులు ఘనంగా కోలాటాలతో డాక్టర్ వివేక్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మల్లం వంశీ కృష్ణ ,ఎల్ హెచ్ పీఎస్ జాతీయ కార్యదర్శి హరి నాయక్, రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,కార్యదర్శి వాసు నాయక్, డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్, రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్,కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,కోర్ కమిటీ సభ్యులు బానోత్ దేవేందర్, ఎర్ర దిలీప్,సీహెచ్ రామ్ చరణ్,శివ వర్మ,కిరణ్, మంగిలాల్, శాబీర్,తరుణ్, వీరేష్,సునీల్, పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ దంపతులకు నేరేడు మొక్క బహుకరణ

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న.**




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5: మహబూబాబాద్‌లో వడ్డెర కాలని సెంటర్లో పద్మం ప్రవీణ్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఉమా దంపతులకు స్వాగతం పలుకుతూ వారికి నేరేడు మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదాని తెలియజేస్తూ అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ మొక్కలు కూడా ఇస్తున్నానాని అన్నారు. మన భారత దేశాన్ని జంబూ ద్వీపం అని పిలిచేవారని జంబూ అంటే నేరేడు చెట్టు అని తెలిపారు. అందుకే మళ్ళీ మన భారత దేశంలో నేరేడు చెట్లు ఎక్కువగా నాటుదమని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీను. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓట్లేసింది మీ ఆస్తులు తెలుసుకోడానికి కాదు

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పరిగడ్డ చందు నాయక్**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 05: ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్నది ఎవరెవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకోవడానికి కాదు. షాద్ నగర్ నియోజక వర్గానికి అభివృద్ధి చేసుకోవడానికి. కానీ ఎప్పుడు మాజీ ఎమ్మెల్యే మీద ప్రస్తుత ఎమ్మెల్యే, మరియు ప్రస్తుత ఎమ్మెల్యే పైన మాజీ ఎమ్మెల్యే అనుచర వర్గం ఒకరిపై ఒకరు బురద చల్లడమే పనై పోయింది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎవరెవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఎవరు ఎంత సంపాదించారు అనేది ప్రజలకు అనవసరం. మీ పరస్పర ఆరోపణలతోనే రోజులు గడిచిపోతు న్నాయి. కొంచం నియోజకవర్గం పైన దృష్టి పెట్టి అభివృద్ధి చేయండి. కానీ ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుంటే ప్రజలకు ప్రయోజనం ఏమిటీ. కొంచం ఆలోచించండి? మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గానికి 5 వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసాము అని చెబుతున్నారు. మరి ప్రస్తుత ఎమ్మెల్యే కూడా నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారో అది చేయండి. మీ ఆస్తులతో ప్రజలకు వచ్చేది ఏమి లేదు కానీ కొంతమంది రాజకీయ లబ్ది పొందడం కోసం రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ వాళ్ళ స్వార్థం కొరకు ప్రస్తుత ఎమ్మెల్యే, మరియు మాజీ ఎమ్మెల్యే మధ్య చిచ్చు పెట్టి తాము లబ్ది పొందాలని చూస్తున్నారని ఇది ఇరు పార్టీ వర్గాలు గ్రహించి ఇప్పటికైనా అలాంటి వారిని గుర్తించి వారిని దూరం పెట్టాలని పరస్పర ఆరోపణలు విడిచి అభివృద్ధి పై దృష్టి పెట్టండి.